విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 1, అక్టోబరు 2024

సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుండి వచ్చిన వినతుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను తహసిల్దార్ శ్రీనివాసులు కోరారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మండలంలోని హరివరం గ్రామా నికి చెందిన రైతు కొప్పెర ఓబులేసు చలానా చెల్లించిన పొలం కొలతలు వేయలేదని ఫిర్యాదు చేశారు. రైతు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన పొలం కొలతలు సంబంధించి రూ.550లు చలానా చెల్లించి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సర్వేయర్ స్పందించలేదన్నాడు బాధిత రైతుకు న్యాయం చేయాలని రాయలసీమ మాల మహానాడు ప్రెసిడెంట్ కోగిల ప్రసాద్ కోరారు.

ఆలయంలో చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

రూ.24 వేల నగదు, గ్యాస్ సిలిండర్, 2 తులాల వెండి స్వాధీనం

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్: పట్టణంలోని శివాలయం, ఉమామహేశ్వర దేవాలయంలో చోరీ చేసిన వ్యక్తిని అరెస్టు చేశామని అర్బన్ సీఐ ఓబులేసు, ఎస్సై వెంకటనారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. ఆత్మకూరు పట్టణంలోని గరీబ్ నగర్‌కు చెందిన మహబూబ్ బాషా గతంలో ఒంగోలులో దొంగతనం కేసులో 9 నెలలు జైలు శిక్ష అనుభవించాడు. 2005 నుంచి ఇతడిపై రెండు మర్డర్ కేసులు, 2 దొంగతనం కేసులు ఉన్నాయని తెలిపారు. దేవాలయాలు, మసీదులలో దొంగతనం తానే చేశాయని ఒప్పుకోవడంతో అతని దగ్గర నుంచి రూ.24 వేలు నగదు, 2 తులాల వెండి, గ్యాస్ సిలిండర్ స్వాధీనం చేసుకొని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. నిందితుడిని పట్టుకున్న సీఐ ఓబులేసును, ఎస్సై వెంకటనారాయణ రెడ్డిలను ఎస్పీ, ఆత్మకూరు డిఎస్పి అభినందించారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది శ్రీనివాసులు, అమీర్ తదితరులు ఉన్నారు.

మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

మార్క్ ఫెడ్ ద్వారా మద్దతు ధర రూ.3300 కు రైతులకు ఇవ్వాలి-సీపీఐ

విశాలాంధ్ర, నంద్యాల అర్బన్:: నంద్యాల జిల్లాలో మొక్క జొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించి మార్క్ ఫెడ్ ద్వారా రైతుల నుండి 3300లకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఐ నాయకులు కోరారు. సిపిఐ-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ప్రజా సమస్యల పరిస్కార వేదికలో కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు, ఆళ్లగడ్డ, బనగానపల్లె, ఆత్మకూరు, పాణ్యం నియోజవర్గాలలోని మండలాలలో సుమారు 20వేల హెక్టార్లలో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారన్నారు. పంటలు చేతి కొచ్చే సమయంలో అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోవడం వల్ల ప్రభుత్వము మార్క్ ఫెడ్ ద్వారా రైతు కేంద్రాలలో మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి క్వింటాలుకు రూ.3300 అందించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40 వేలు అందించి వ్యవసాయ అధికారుల బృందం పర్యవేక్షణలో గ్రామ, మండల స్థాయిలో రైతుల పంట భూములను పరిశీలన చేసి నష్టపోయిన రైతులను గుర్తించి నష్టం పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాల కృష్ణ, గోస్పాడు మండల సిపిఐ కార్యదర్శి హరినాధ్, సహాయ కార్యదర్శి ఎస్ జిలాని భాష, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహులు, సిపిఐ సినియర్ నాయకులు సంజీవులు, సిపిఐ నాయకుల పాములేటి, ఏఐయస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్ పాల్గొన్నారు.

అనుభవంలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్: బండి ఆత్మకూరు మండలంలోని ఈర్నపాడు గ్రామంలో ఉన్న 542 సర్వే నెంబర్లు అనుభవంలో ఉన్న పేదలకు పట్టాలు ఇచ్చి ఆన్‌లైన్‌లో ఎక్కించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్, జిల్లా నాయకులు ఎం. వీరన్న, ఎస్. సంజీవ రాయుడు, సుధాకర్ రెడ్డిలు అన్నారు. పట్టణంలో ఆత్మకూరు ఆర్డీవో ఎం. దాసుకి అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి ఆత్మకూరు, కొత్తపల్లె, ఆత్మకూరు మండలాలలో ప్రభుత్వ భూములను అనేక సంవత్సరాలుగా పేదల అనుభవిస్తున్నారని వారికి పట్టాలు పాసుబుక్కులు లేనందువల్ల బ్యాంకుల్లో అప్పులు గాని ప్రభుత్వం ఇచ్చేటువంటి సంక్షేమ పథకాలకు నోచుకోలేకపోతున్నారన్నారు. కొన్ని గ్రామాలలో పట్టాలు పాసుబుక్కులు ఉన్న ఆన్లైన్‌లో ఎక్కించాలనీ ఆయా మండలాల తసిల్దార్లకు అర్జీలు ఇస్తే రీసర్వే పూర్తయిన తర్వాత ఈ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని సమాధానం ఇస్తున్నారని ఇప్పటికైనా పేదల సమస్యలు పరిష్కరించాలన్నారు. 167 హైవే రోడ్డులో కొందరు రైతులు భూములు కోల్పోతున్నారని ఆ భూముల్లో అనుభవంలో ఉన్న రైతులకే నష్టపరిహారం ఇవ్వాలని, పట్టా భూములతో పాటు అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూములకు కూడా సమానంగా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. మండల అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కారం చేస్తానని ఆర్డీవో ఎం.దాసు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజు, శంకరమ్మ, లలితమ్మ పాల్గొన్నారు.

పాఠకులకు నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించండి

- ఎమ్మెల్యేకు సీపీఐ నాయకులు వినతి

విశాలాంధ్ర, నందికొట్కూరు : పట్టణంలోని మిడుతూరు రోడ్డులో గల గ్రంథాలయ స్థలం 45 సెంట్లులో నూతన భవనాన్ని నిర్మించి, పాఠకులకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని నియోజక వర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్యను కోరిన సీపీఐ నాయకులు రఘురాం మూర్తి, శ్రీనివాసులు సోమవారం స్థానిక మిడుతూరు రోడులో గల పాడుబడ్డ గ్రంథాలయ ముందు సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు విజ్ఞానం అందించాలని మహానుభావులు నందికొట్కూరు పట్టణ వాస్తవ్యులు 1946 సం నందు రాజగోపాలా చారి కుమారుడు బి.ఎల్.యస్. గ్రంధి పురుషోత్తమయ్య కుమారుడు వీరయ్య మిద్తూరు రోడ్‌లో గల గ్రంథాలయానికి 0.45 సెంట్లు స్థలాన్ని రిజిస్టర్ చేయించడం జరిగిందన్నారు. ఆ స్థలంలో ప్రజల సౌకర్యం కోసం గ్రంథాలయ భవనం నిర్మించారు అయితే కాలక్రమేణ 22 ఏళ్ల క్రితం గ్రంథాలయం శిధిలావస్థకు చేరిందని, అప్పటినుంచి గ్రంథాలయాన్ని ఒక ప్రైవేటు గదిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠకులకు కనీస మౌలిక సదుపాయాలు లేని పరిస్థితి అక్కడ నెలకొందని దీనివల్ల పట్టణంలోని విద్యార్థులు మేధావులు పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారని ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎంపీలు నియోజకవర్గం వారు కనుక ఇద్దరూ స్పందించాలని, అలాగే 45 సెంట్లు గ్రంథాలయ స్థలాన్ని ఆక్రమణ చేసి గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణకు గురికాకుండా గ్రంథాలయ అధికారులు గుడిసెలు తొలగించి స్థలాన్ని ఇతరులు ఆక్రమించకుండా తక్షణమే అధికారులు స్పందించి నూతన గ్రంథాలయ భవనానికి నిధులు కేటాయించి నిర్మాణాన్ని వేగవంతంగా చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సంఘం నాయకురాలు రజితమ్మ, సులోచనమ్మ, ఏవైఎస్ఎఫ్ నాయకులు మహానంది వినోద్ నాయకులు హుస్సేన్, రమేష్, నాగశేషులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీపై జాగ్రత్తలు తీసుకోండి

- ఉదయం 6 గంటల పంపిణీకి సిద్ధమవ్వాలి
- ఉపాధ్యాయ అర్హత పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి
- కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర - నంద్యాల : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పింఛన్ల పంపిణీపై అత్యంత జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు పింఛన్ దారులందరికీ మంగళ వారం సాయంత్రంలోగా వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ, ఉపాధ్యాయ అర్హత పరీక్ష, స్వర్ణాంధ్ర ఏ2047, ఫ్రీ హెూల్డ్ భూముల పరిశీలన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జేసీ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 2.18 లక్షల మందికి 92 కోట్ల రూపాయల పంపిణీ చేయాల్సి ఉందని ఇందుకు సంబంధించి నగదును డ్రా చేసుకొని మంగళవారం ఉదయం 6 గంటల నుండే లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. సాధ్యమైనంతవరకు అదేరోజు సాయంత్రంలోగా 100 శాతం పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నగదు బట్వాడా, పంపిణీ విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఎలాంటి నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించకూడదన్నారు. జిల్లాలో 8,800 మంది ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు హాజరవుతున్న నేపథ్యంలో ఈనెల 3 నుండి 21 వరకు జరిగే ఆన్లైన్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొని విజయవంతం చేయాలని ఆర్డిఓ, డిఈఓలను ఆదేశించారు. ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజ్, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్, ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలలో నిర్వహించే టెట్ ఆన్లైన్ పరీక్షలలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా వైద్య, మంచినీరు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : ఏఓ పవన్ కుమార్

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు మండలంలోని ఎరువులు దుకాణాలను ఏవో పవన్ కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దుర్గా భవాని,శ్రీనివాస ఫర్టిలైజర్స్ దుకాణాల్లో స్టాక్ వివరాలు, స్టాక్ రిజిస్టర్లు , గోడౌన్ లోని స్టాక్ ను పరిశీలించారు. ఏ వో మాట్లాడుతూ ఎరువులను డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు అవసరాల మేరకు మాత్రమే ఎరువులను ఇవ్వాలని, యూరియాకు వేరే ఎరువులు కాంప్లెక్సు రైతులకు అవసరాల మేరకు మాత్రమే ఎరువులను ఇవ్వాలని, యూరియాకు ఇతర ఎరువులు కాంప్లెక్సు లింకు పెట్టకూడదని డీలర్లను హెచ్చరించారు.డీలర్లు అధిక ధరలకు ఎరువుల అమ్మిన యూరియాకు కాంప్లెక్స్ ఎరువులు ఇతర లింకులు ఇచ్చిన రైతులు మండల వ్యవసాయ అధికారికి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేగడ గూడూరు వేల్పనూరు వ్యవసాయ సిబ్బంది మహేంద్ర , లక్ష్మీ ప్రసన్న పలువురు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-చాగలమర్రి: చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి.పండు అనే విద్యార్థి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య తెలిపారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఈ విద్యార్థి సెప్టెంబర్ 20, 21 తేదీలలో కడప జిల్లా వేంపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాడన్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో జరిగే జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలను ఆంధ్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన పండును, వ్యాయామ సంచాలకులు దాదాపీర్, పిఈటి భారతిలను హెచ్ఎం కోటయ్య, ఉపాధ్యాయులు శాస్త్రి, మహబూబ్ బాషా, రవీంద్రా రెడ్డి, శివ శంకర్, వై.శ్రీనివాసులు, నారాయణమూర్తి, మైకేల్ విజయరాజు షఫీరూన, మధురిమ, మల్లికార్జున అభినందించారు.

పాఠశాలకు ఇన్వర్టర్ అందజేత

విశాలాంధ్ర-వెలుగోడు : పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావాలని వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెగ్డే సత్య నారాయణరావు అన్నారు. 1996-97కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలకు ఇన్వర్టర్, బ్యాటరీలను అందజేశారు. తాము చదువుకున్న పాఠశాలను గుర్తించుకొని సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ ఖాదర్ బాష పూర్వ విద్యార్థులు గోపాల్, ఇంతియాజ్, శ్రీకాంత్, వాహిద్, ప్రభాకర్, సురేంద్ర, ఫయాజ్, ముక్రంజ, సలీంఖాన్, ఇబ్రహీం, అలీహసన్, రమణారెడ్డి, పాఠశాలఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని ముత్యాల పాడు గ్రామంలోని అమ్మవారి శాలలో సోమవారం శ్రీ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు ముడియం నరసింహరావు ఆధ్వర్యంలో శ్రీ మత్కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాల పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు దసరా ఉత్స వాలు నిర్వహిస్తామని వివరించారు. ఆలయంలో ప్రతి రోజూ అమ్మవారు వివిధ అలంకారాలలో దర్శనమిస్తారని వివరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు ముడియం రామకృష్ణ, మంచి కంటి సురేష్‌బాబు, కార్యదర్శి గోపాల కృష్ణ, కోశాధికారి మాదవనరసిం హయ్య, ఉపకార్యదర్శి వెంకటరమేష్, అర్చకులు రవికుమార్‌శర్మ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు బదిలీలు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. ఆర్.జంబులదిన్నె కార్యదర్శి విజయ్ దీప్తి సుద్దమల్లకు, తుడుమలదీన్నే కార్యదర్శి సతీష్ కుమార్ కాకరవాడకు, ఇంజెడు కార్యదర్శి రవిప్రకాష్‌రెడ్డి సర్వాయిపల్లెకు బదిలీ అయ్యారు. అలాగే దొర్నిపాడు మండలం నుండి కార్యదర్శులు బందెల మాలత, వెంకటేశ్వర్లు, చిన్నహుసేని మండలంలోని ఇంజేడు, తుడుమలదిన్నె, పుచ్చకాయలపల్లె గ్రామపంచాయతీలకు బదిలీ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులు మండల పరిషత్ కార్యాలయానికి సోమవారం అందాయి.

భగత్ సింగ్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వండి

విశాలాంధ్ర-డోన్ : పట్టణంలో సీపీఐ సర్కిల్లో భగత్ సింగ్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కౌన్సిల్లో 16వ వార్డు కౌన్సిలర్ సుంకయ్య కోరారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో... మున్సిపల్ సమావేశంలో ఆయన వినతిపత్రం అందజేశారు. దేశం కోసం చిరు ప్రయాంలో ప్రాణాలర్పించిన భగత్‌సింగ్ విగ్రహం పట్టణంలో లేక పోవడం బాధాకరం అన్నారు. కావున పట్టణంలో విగ్రహ ఏర్పాటుకు అధికారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి నారాయణ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రంగస్వామి, నాయకులు సిద్ధార్థ పాల్గొన్నారు.

గ్రీన్ కో సోలార్ ప్రాజెక్ట్‌పై అపోహలు వద్దు

- ఏపీఐఐసీ భూములు కాదు
- వ్యవసాయ సాగుకు ఉపయోగపడని భూమి
- రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉండదు
- గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయుడు

గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయుడు

విశాలాంధ్ర, మిడుతూరు - మండల పరిధిలోని నాగలూటి , పైపాలెం గ్రామంలో గ్రీన్ కో సోలార్ ప్రాజెక్ట్‌పై రైతులు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస నాయుడు అన్నారు. సోలార్ ప్రాజెక్టు వల్ల రైతులకు ఎలాంటి నష్టం జరగదని, వ్యవసాయ సాగుకు పనికిరాని ఆమోదయోగ్యం కానీ భూమిని ఈ ప్రాజెక్టుకు ఎంపిక చేశారన్నారు. ఇక్కడ ఈ సోలార్ ప్రాజెక్ట్ రావడం వల్ల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని లేబర్ కు కూలి పనులు దొరుకుతాయని అంతేకాకుండా విద్యుత్‌ను తక్కువ రేట్ కి మన రాష్ట్రానికి అందిస్తున్నామని దీనికి గత ప్రభుత్వం అనుమతులు మంజూరు చేశారన్నారు. గతంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఈ స్థలాన్ని పర్యవేక్షించడానికి వెళ్లిన తరుణంలో రైతులు ప్రజాసంఘాలు, గ్రామస్తులు అడ్డుకోవడం వాస్తవమేనని, అయితే నాగలూటి గ్రామపంచాయతీ నుండి పంచాయితీ తీర్మానం చేయడంతో అనుమతులు మంజూరు అయ్యాయన్నారు. గ్రీన్ కో ప్రాజెక్టు స్థలం నాగలూటి రెవెన్యూ గ్రామ పరిధిలోని ఉందని దీనిపై రైతులు ఎటువంటి అపోహలు వద్దని గ్రామాభివృద్ధి కూడా తోడ్పడతామని గ్రీన్ కో సంస్థ తెలిపారు. దాదాపుగా నాగలూటి నుండి మాసాపేట గ్రామం వరకు గట్టు ప్రాంతం ఉండడంతో విద్యుత్ స్తంభాలతో పాటు వైర్లు వెళ్లిన రైతులకు ఎలాంటి నష్టం జరగదని ఈసోలార్ ప్రాజెక్టు ఉండడం వల్ల సౌరవిద్యుత్ ను తక్కువ ధరకే ఉత్పత్తి చేసి మన రాష్ట్రానికి ఉపయోగించుకొని మిగిలిన సౌర విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు అమ్ముతామని గ్రీన్ కో సంస్థ వారు తెలిపారు.

ఆటో కార్మికులకు ఏఐటీయూసీ అండ

విశాలాంధ్ర నంద్యాల అర్బన్:: నంద్యాల పట్టణం చామ కాలువ వద్ద గల శ్రీ చైతన్య స్కూల్ ఆటో డ్రైవర్స్ గత 20 సంవత్సరాలుగా ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అక్కడ స్కూల్ డ్రైవర్స్ యూనియన్ ఉండాలన్న ఆలోచనతో సోమవారం ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు భూమాని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన శ్రీ చైతన్య స్కూల్ ఆర్ఐ చౌదరి, ప్రిన్సిపల్ రఘురాం రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే.ప్రసాద్ లు ఆటో యూనియన్ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే.ప్రసాద్ మాట్లాడుతూ ఆటో కార్మికులు ఆటోలలో స్కూల్ పిల్లలను అధికంగా ఎక్కించుకోకుండా మినిమంగా పిల్లలను ఎక్కించుకొని తమ తల్లిదండ్రుల దగ్గరికి సురక్షితంగా అప్పజెప్పాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఆటో కార్మికుడు కంపల్సరిగా ఆటోకు సంబంధించిన అల్ పోర్స్ కలిగి ఉండాలన్నారు. ప్రధానంగా ఆటో కార్మికులు ఎక్కిన ప్యాసింజర్లతో మర్యాదపూర్వకముగా ఉండాలని అలాగే ప్రతి కార్మికుడు గుర్తింపు కార్డు కలిగి యూనిఫామ్ ధరించి ఉండాలన్నారు. ప్రస్తుతం ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు లేక కుటుంబ జీవనం కోసం ఆటోలు నడుపుతున్నారన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేసి అలాగే భద్రత కల్పించాలని వారున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, ఆటో కార్మికులు సిద్ధిక్, ఆంజనేయులు, ఈశ్వరయ్య, సాలార్, రఫీ, బండి శీనువాసులు చౌదరి, శ్రీనివాసులు, బాల వెంకటేశులు, దానం, జగదీష్, ఆలీ, నరసింహ, రఫీ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు శ్రీ సంకల్ప్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల పట్టణంలోని బాలాజి కాంప్లెక్స్‌లో గల శ్రీ సంకల్ప్ పాఠశాల విద్యార్థులు ఉమ్మడి కర్నూలు జట్టుకు అండర్ 14 విభాగానికి సంబంధించి షేక్ మహమ్మద్ ఖాజా ఫరీద్ 68వ రాష్ట్రస్థాయి అండర్ 14 ఫుట్ బాల్ కర్నూలు జట్టుకు ఎంపికయ్యాడు. మరొక విద్యార్థిని జీవన శ్రీ ఫెన్సింగ్ విభాగంలో అండర్ 14 68వ రాష్ట్రస్థాయి పోటీలకు నంద్యాల జిల్లాలో జరగబోయే టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల చైర్మన్ సుధాకర్, ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్ అభినందించారు.

వరద బాధితులకు విరాళం

విశాలాంధ్ర, మిడుతూరు - ఇటీవల భారీ వర్షాల కారణం గా బుడమేరు రూపంలో అతలా కుతలమైన విజయవాడ వరద బాధితుల కోసం మిడుతూరు లోని వివిధ పొదుపు గ్రూపు మహిళలు తమ వంతు సహాయంగా విరాళం అందజేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మిడుతూరు వెలుగు కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలోని 800 గ్రూపులు దాదాపు ఉన్నాయని ప్రతి గ్రూప్ నుండి ఆర్థికంగా విరాళాలు సేకరించగా దాదాపు రూ.1,67,860లు విజయవాడ వరద బాదితుల సహాయ నిమిత్తం టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి చేతులమీదుగా వెలుగు ఆఫీస్ సిబ్బంది ఏపీఎం సుబ్బయ్య, సీసీలు భాను, స్వామన్, కృష్ణారెడ్డి మరియూ శంకరయ్య నలుగురు సీసీలు మండల మహిళా సమస్య ఓబిలు అయినా శ్యామల మ్మ శివమ్మ, రవణమ్మ, అకౌంటెంట్ తేజస్విని, మహిళ బ్యాంక్ మేనేజర్ లక్ష్మిలు చెక్కును అందజేశారు. అనంతరం జిల్లా సమాఖ్యకు ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని వెలుగు ఏపిఎం తెలిపారు

ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు మండలంలోని ఎరువుల దుకాణాలను ఏవో పవన్ కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దుర్గా భవాని, శ్రీనివాస పర్టిలైజర్స్ దుకాణాల్లో స్టాక్ వివరాలు, స్టాక్ రిజిస్టర్లు , గోడౌన్‌లోని స్టాక్‌ను పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ ఎరువులను డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు అవసరాల మేరకు మాత్రమే ఎరువులను ఇవ్వాలని, యూరియాకు వేరే ఎరువులు కాంప్లెక్సు రైతులకు అవసరాల మేరకు మాత్రమే ఎరువులను ఇవ్వాలని, యూరియాకు ఇతర ఎరువులు కాంప్లెక్సు లింకు పెట్టకూడదని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేగడ గూడూరు వేల్పనూరు వ్యవసాయ సిబ్బంది మహేంద్ర, లక్ష్మీ ప్రసన్న పలువురు పాల్గొన్నారు.

దసరా మహోత్సవాలకు మంత్రి ఫరూక్‌ను ఆహ్వానించిన శ్రీశైల దేవస్థాన సిబ్బంది

విశాలాంధ్ర - నంద్యాల : అక్టోబర్ 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరుగనున్న దసరా మహోత్సవాలకు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ లను శ్రీశైల దేవస్థానం సూపరింటెండెంట్ ఉమేష్, వేద పండితులు మధు శంకర్, పవన్ శర్మ, శ్రీనివాస్, సుబ్బారెడ్డిలు ఆహ్వానించారు. ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దసరా మహోత్సవాలకు శ్రీశైలం దేవస్థానం వారు ఆహ్వానించడం చాలా సంతోషకరమైన విషయమని, హిందువులకు అతి పెద్ద పండుగలలో ఒకటి దసరా పండుగని అందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపు కుని అష్టైశ్వర్యాలతో ఉండాలన్నారు

స్మశాన వాటికకు రాస్తా ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర- కోవెల కుంట్ల : గులదుర్తి గ్రామంలోని దళితుల స్మశాన వాటికకు వెళ్లే రస్తా ఏర్పా టు చేయాలని గ్రామానికి చెందిన దళిత సంఘ సభ్యులు సతీష్, అల్లూరి గంగన్న, బుచ్చన్న, బాలస్వామి, దళిత సభ్యులతో కలెక్టర్‌ను వేడుకుంటున్నారు. గులదుర్తి గ్రామంలో సుమారు 100 కుటుంబాలకు పైగానే దళితులు జీవనం సాగిస్తున్నారు. అయితే ఎవరైనా మరణిస్తే శవాన్ని కాలనీ నుండి స్మశాన స్థలం వరకు తీసుకొని పోవాలి అంటే ఈ రహదారి బురదమయంగా ఉండటంతో వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఆర్ఈజిఎస్ క్రింద గ్రామం నుండి స్మశాన స్థలానికి రోడ్డు వేయించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుచున్నారు.

అహోబిలంలో తిరు నక్షత్ర వేడుకలు..

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : అహోబిలంలో సోమవారం అహోబిల మఠం మొదటి పీఠాధిపతి అయిన శ్రీ ఆదివన్ శఠగోప యతేంద్ర మహాదేసికన్ స్వామి వారి తిరునక్షత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేద పండితులు శ్రీ ప్రహ్లాద వరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో పాటు మొదటి పీఠాధిపతి విగ్రహాన్ని స్వర్ణ దివ్య ఆభరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్టోబర్ 8 వరకు ఆదివన్ శఠగోప మహాదేశికన్ స్వామి వారికి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు కీడాంబి వేణు గోపాలన్ స్వామి తెలిపారు.

జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జేఎన్టీయూఏ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-పాణ్యం జాతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జేఎన్టీయూఏ జట్టు ఎంపిక పోటీలు సోమవారం నిర్వహించారు. శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఈ పోటీలను జేఎన్టీయూఏ స్పోర్ట్స్ డైరెక్టర్ జోజి రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో జేఎన్టీయూ పరిధిలోని 30 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 90 మంది మహిళలు పురుషులు పాల్గొన్నారు. ఎంపికైన మహిళా జట్టు నవంబర్‌లో తమిళనాడు కరైకుడి జిల్లా అలగప్ప యూనివర్సిటీలోజరిగే జాతీయ బాల్ బ్యాడ్మింటన్ సౌత్ జోన్ క్రీడల్లో పాల్గొంటారు. బెంగళూరు నార్త్ యూనివర్సిటీ లో జరిగే పోటీలలో పురుషుల జట్టు పాల్గొంటున్నట్లు కళాశాల పిడి చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఎంపిక కమిటీ సభ్యులు బాబు, సురేష్‌బాబు పాల్గొన్నారు.

Change of Name

I ABZAL BANU W/O SHAIK NOOR BASHA, H.No: 23-85, Kota street, near Head post office, Nandyal- 518501, Nandyal dist, A.P. hereby state that I have changed my name as ABZAL BANU (OLD NAME) t0 SHAIK ABZAL BANU (NEW NAME) and known as SHAIK ABZAL BANU.

వాలంటీర్ వ్యవస్థను కొనసాగించాలి

విశాలాంధ్ర -కర్నూలుసిటీ: రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని, పెండింగ్ జీతాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, వాలంటీర్స్ సుకన్య, నూర్‌భాషలు డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్త ఆందోళనలోభాగంగా కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ (ఏఐవైఎఫ్ అనుబంధం)ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు వాలంటీర్లు ఆందోళన చెందొద్దని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వాలంటరీ వ్యవస్థను కొనసాగించిరూ.10వేలు గౌరవితం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.4 నెలలు పూర్తయిన రాష్ట్రవ్యాప్తంగా 2.60లక్షల మంది వాలంటీర్స్ గురించి ఇంతవరకు మాట్లాడక పోవడం శోచనీయమన్నారు. కరోనాసమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించిన వాలంటీర్స్ గురించి ప్రభుత్వ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. వాలంటీర్లు తీవ్రఒత్తిడిలో ఉద్యోగం ఉంటుందా పోతుందా అనే భయాందోళనలో జీవితం వెల్లదిస్తున్నారని, ప్రభుత్వం స్పందించి వాలంటీర్స్ పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను కూడా కొనసాగించాలన్నారు.వాలంటీర్స్‌ను విధుల్లోకి తీసుకొని పక్షంలో రాష్ట్ర వాలంటీర్ అసోసియేషన్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు విడతల వారీగా పోరాటాలు చేపడతామనీ హెచ్చరించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ కు వారు వినతి పత్రం అందజేశారు.ఏఐవైఎఫ్ నగరనాయకులు చంటి, సురేంద్ర యాదవ్, రాజశేఖర్, వాలంటరీలు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి-సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర-కర్నూలు: కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ప్రకటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు.ఆయన స్థానిక సి.ఆర్.భవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి హెూదాలో కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పుచ్చకాయలమాడలో మొదటిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటిస్తున్నారని జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడిందని,జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ, హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 106 చెరువులు నింపడం కోసం నిధులు కేటాయింపులు చేయకపోవడంతో సాగు, తాగు నీరు లేక జిల్లా ప్రజలు అలమటిస్తు న్నారని,జిల్లా కరువు కాటకాలకు నిలయముగా మారిందని,నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో చదువుకున్న నిరుద్యోగులకు, యువతకు,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక ఆందోళన చెందుతున్నారని,వెనుకబడిన జిల్లాకు 10 వేల కోట్లను అభివృద్ధికి కేటాయించాలని జిల్లా పర్యటన సందర్భంగా ప్రకటించాలని జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని బి.గిడ్డయ్య ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కోరారు.ఆయన మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా పూర్తిగా వెనుకబడిపోయిందని సాగునీరు,త్రాగునీరు లేక జిల్లా లో పశ్చిమ ప్రాంతం లో దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని కరువుకు నిలయంగా మారిందని లక్షలాది కుటుంబాలు సుదూర ప్రాంతాలకు వలసపోయి జీవిస్తున్నారని చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి, అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే జిల్లాలో పెండింగ్‌లోని సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, గుండ్రేవుల, కుడి కాలువ,హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 106 చెరువులు పూర్తిస్థాయిలో నింపడానికి,నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పది వేల కోట్ల రూపాయలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణం పూర్తి చేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు వస్తుందని,సాగునీటి ప్రాజెక్టులు పట్ల గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని దీని కారణంగా జిల్లా మరింత వెనుకబాటు గురైందని తమరు ఎన్నికల సమయంలో జిల్లాలో పర్యటించినప్పుడు వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడికాలువ నిర్మాణానికి, నిధులు కేటాయిస్తామని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా పత్తికొండ ప్రాంతంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ,పత్తికొండ లో పాలిటెక్నికల్ కళాశాల, బాలికల బీ.సీ హాస్టల్ మంజూరు చేయాలని జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో జిల్లా ప్రజలకు మాట ఇచ్చారని మీ మీద నమ్మకంతో జిల్లా ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదరించారని జిల్లా అభివృద్ధి కోసం ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి స్థాయిలో మొదటిసారిగా కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం, నూతన పరిశ్రమల కోసం,ఆలూరు లో జింకల పార్క్ ఏర్పాటు కోసం,టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం,ఎమ్మిగనూరు,ఆదోని పట్టణాల్లో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు కోసం కర్నూలు నగరంలో కేంద్రీయ విద్యాసంస్థల స్థాపన కోసం పదివేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు .
జగన్నాథం,పి.రామకృష్ణారెడ్డి, యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు.శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రత్యేక కృషి చేస్తాం-ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కౌతాళం రూరల్ : ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ ప్రత్యేక కృషి చేస్తుందని సాయిరాం అన్నారు. సోమవారం ఉదయం మండల పరిధిలోని నదిచాగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాయి వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తుందని విద్యార్థులు, విద్యార్థిసంఘాలతో కలిసి పోరాటం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కౌతాళం మండలం జిల్లా కేంద్రానికి సదూరంగా ఉండడంతో విద్యాభివృద్ధి కుంటు పడిందన్నారు. నేటికీ కూడా అక్షరాస్యత చాలా వెనుక బడి ఉందని వివరించారు. పాఠశాలలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీఎస్సీని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి విద్యాభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి హనుమేష్, ఉపాధ్యక్షులు గంగారం, శివ శంకర్, నాయకులు ఖాదర్ బాషా, మహేష్, కేదార్ గౌడ్ చన్న, మౌలా, దేవరాజ్, రాజభక్ష తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు మండలాన్ని అభివృద్ధి చేయండి-ప్రజా సంఘాల నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-ఓర్వకల్లు : మండల కేంద్రమైన ఓర్వకల్లును అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన ఓర్వకల్లులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి సీపీఐ మండల సహాయ కార్యదర్శి సుకుమార్ అధ్యక్షత వహించారు. ఈసమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి రమేష్,అర్పిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్.పిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అయ్యన్నలు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంను పరిశ్రమల హబ్బుగా కూటమి ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు.కానీ మండలంలో పరిశ్రమలుఎన్ని వస్తున్నా చెప్పుకోవడం..శిలాఫలకాలు ఏర్పాటు చేయడం తప్పా..మండల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మండలంలో 2014లో టీడీపీ ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పుడు పరిశ్రమలకు ప్రభుత్వ భూములు తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ భూములు కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగమని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా 2011 పునరావాసం కింద పరిశ్రమలలో భూములు కోల్పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. మండలంలో 2011లో కేంద్ర అనుమతులు తీసుకొని వచ్చిన శిరిడి సాయిబాబా ఎలక్ట్రిషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని రద్దు చేయాలని డి మాండ్ చేశారు. మండలంలో ఉన్న ఉర్దూ యూనివర్సిటీకి రూ. 230 కోట్లు మంజూరు చేసి ఉర్దూ వర్సిటీ పనులు వేగవంతం చేసి వర్సిటీ పనులు తిరిగి పునఃప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరి, రంగడు, వలిబాష తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన డిమాండ్స్ ఇవే ..

సోలార్ పరిశ్రమ వారు మండలానికి ఉచిత విద్యుత్తు సరఫరా చేయాలి.మండలంలోని పరిశ్రమల్లో 75 శాతం స్థానికులకే ఉద్యోగాల కల్పన, మండలాన్ని దత్తతకు తీసుకొని అభివృద్ధి బాట పట్టించాలి, నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహణ, నిరుద్యోగులకు నిరుద్యోగుల సెంటర్‌ను ఏర్పాటు, మండల కేంద్రంలోని టూరిజాన్ని రూ.100 కోట్లతో అభివృద్ధి చేసి ఓర్వకల్లును పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, అటవి వణ్య ప్రాణులకు 150 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పారిశుద్ధ్య కార్మికురాలు చిన్న ఎల్లమ్మకు సన్మానం

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: నగర పాలక సంస్థ ప్రజా ఆరోగ్య విభాగం 4వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన ఆకుపోగు చిన్నఎల్లమ్మను ఏఐటీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో చిన్న ఎల్లమ్మ పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఎస్. మునెప్ప, ఏఐటియూసి మాజీ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులుగం మద్దిలేటి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు మల్లన్న, రేణుక ,నాగరాజు, తోటి సిబ్బంది, బంధువులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

సబ్ రిజిస్ట్రార్ ఫిరోజ్ ను సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-ఓర్వకల్లు : ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మండల సబ్ రిజిస్ట్రార్ ఫిరోజ్‌ను సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి రమేష్, రైతు సంఘ మండల కార్యదర్శి సుధాకర్‌లు మాట్లాడుతూ గతంలో ఓర్వకల్లు మండలంలో గతంలో ఇన్చార్జిగా పని చేసి మళ్లి ఓర్వకల్లు మండలంకు రెగ్యులార్ గా బదిలీగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యల గురించి వివరించారు.ఈసీ, నకలు లాంటి తదితర పత్రాల అందించే విషయంలో త్వరగా ఇవ్వాలని కోరారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి సౌకర్యార్థం సరైన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన రిజిస్ట్రార్ ఫిరోజ్ రిజిస్ట్రేషన్‌కి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, త్వరిత గతిన పూర్తిచేస్తామన్నారు. ఈవైఫ్ నాయకులు వలి బాలకృష్ణ నాయక్, రాము, రాజు,మధు తదితరులు పాల్గొన్నారు.

విలు విద్య సాధనతోనే ఏకాగ్రత సాధ్యం

విశాలాంధ్ర-బళ్లారి చౌరస్తా: ఏకాగ్రతను పెంపొందించుకునేందుకు విద్యార్థులకు విలువిద్యలో సాధన చేయడం ఎంతో అవసరమని గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. శంకరశర్మ అభిప్రాయపడ్డారు. నగరం లోని సిల్వర్‌జూబ్లీకళాశాలలో ఏర్పాటు చేసిన విలువిద్య క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ దేశ సంప్రదాయ క్రీడా అయిన విలువిద్య ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడం, ప్రధానంగా ఈ క్రీడను బాలికలు కూడా సాధన చేయడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. నగరంలో క్రీడాభివృద్ధికి తనవంతు సహకారం నిరంతరం అందిస్తానన్నారు.జిల్లా విలువిద్య క్రీడాసంఘ కార్యదర్శి నాగరత్నమయ్య, వంశీ, రాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడా పోటీలు

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్: రిడ్జ్ పాఠశాలలో సీబీఎస్ఈ క్లస్టర్ సెవెన్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బాలుర ఫుట్బాల్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమై రెండోరోజు సోమవారం కూడా నిర్విరామంగా కొనసాగుతున్నాయి. ఈ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు నువ్వా నేనా అన్నట్లుగా ప్రత్యర్థులతో తలపడుతూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తున్నారు. సోమవారం నిర్వహించిన పోటీలలో అండర్ 14 విభాగంలో ఎడిఫై వరల్డ్ స్కూల్ అత్తాపూర్ హైదరాబాద్, శ్లోక ఏ బిర్లా స్కూల్ నల్గొండ జిల్లా, శ్యామ్ రాజ్ స్కూల్ కృష్ణాజిల్లా, జట్లు విజయం సాధించగా..... అండర్ 17 విభాగంలో రెయిన్బో స్కూల్ నెల్లూరు, శ్రీ స్వామి నారాయణ గురుకుల్ విద్యాలయ హైదరాబాద్, మాంటిసోరి స్కూల్ కర్నూల్ జట్లు విజయం సాధించగా... అండర్ 19 విభాగంలో కాకతీయ పబ్లిక్ స్కూల్ విశాఖపట్నం, ఇండస్ యూనివర్సల్ స్కూల్ రంగారెడ్డి జిల్లా, చిన్మయ విద్యాలయ హైదరాబాద్ జట్లు విజయం సాధించి తదుపరి పోటీలకు అర్హత సాధించాయని పాఠశాల సీఈవో గోపినాథ్ తెలియజేశారు. పోటీలు ఫుట్బాల్ టోర్నమెంట్ కార్యదర్శి డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజకమల్, గ్లోబల్ స్కూల్ సీఈవో వంశీధర్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్నాయి. రేపు జరగబోయే అండర్ 19 క్వార్టర్ ఫైనల్స్ పోటీలను రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ ప్రారంభిస్తారని వారు తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి...!

విశాలాంధ్ర-పత్తికొండ: భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి రెహమాన్ డిమాండ్ చేశారు. సోమవారం చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. భవననిర్మాణ కార్మికులకు పెండింగ్‌లోని క్లెయిమ్స్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. పదో తరగతి విద్యార్హతతో సంబంధం లేకుండా పెళ్లి కానుక ఇవ్వాలన్నారు. 55 ఏళ్ల పైబడిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో లేబర్ ఆఫీసును ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టి కంటయ్య, రంగన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్షావలి, బిటి. వీరేష్, నాయకులు మాదన్న, రామచంద్ర, రాజప్ప, నరసింహ, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి తగదు

విశాలాంధ్ర-దేవనకొండ: మండల కేంద్రమైన దేవనకొండలో కనీస మౌలిక వసతుల నిర్వహణ లోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యల పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలని సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం.నరసరావు, సీపీఐ మండల నాయకులు వై.కందప్పలు డిమాండ్ చేశారు. సోమవారం స్పందనలో ఎంపీడీవో గౌరీదేవిని కలిసి మండలంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 14 వార్డులున్నప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా రోడ్లపైనే మురుగునీరు ప్రవహించడంతో దుర్గంధ భరితంగా ఉందన్నారు. వీధిలైట్లు లేక రాత్రి సమయంలో వీధి కుక్కలబెడదతో పాటు విషసర్పాల సంచారం అధికంగా ఉందని, వాటి భారిన పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులు కోరినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులకు సిఫారసు చేసి చేతులు దులుపుకోవడం తప్ప పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు చేశారు. విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు చేసే విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శిని పలు మార్లు కోరగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందన్నారు. వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు. గ్రామంలో చెత్తాచెదారం వేసేందుకు డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి సేకరించిన చెత్తా చెదారంను డంపింగ్ యార్డ్ తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంత మార్కెట్‌కు ప్రహరీ గోడ ఏర్పాటు, మార్కెట్ నందు షెడ్డులు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు తీర్చాలన్నారు. గ్రామ పంచాయతీ నందు తాగునీటి అవసర నిమిత్తం ఏర్పాటు చేసిన పైప్ లైన్లు అస్తవ్యస్తంగా ఉండటంతో పైపులకు లీకులు ఏర్పడి కలుషిత నీరు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీటి పైప్ లైన్ వ్యవస్థను క్రమపద్ధతిలో నిర్వహించాలన్నారు. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి వి. రాజశేఖర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్,సీపీఐ నాయకులు నాగన్న, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నతుంబలంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

ముగ్గురికి రక్త గాయాలు..14 మందిపై పోలీస్ కేసు నమోదు

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబలంలో సోమవారం బొద్రం తాయన్న అతని కొడుకు బోయ నాయుడు ఇంకా వారి కుటుంబ సభ్యులు మగవారు ఏడు మంది ఆడవారు ఐదు మంది మొత్తం 14 మంది ఆదివారం రాత్రి బొద్రం తాయన్న కొడుకు బోయ నాయుడు, అదే గ్రామానికి చెందిన కామవరం గంగాధర్ కు ఆటోను తగిలించిన విషయంలో వాదులాట చేసుకుని ఎవరు దారిన వారు వెళ్ళిపోయినారు.సోమవారం ఉదయం ఈ విషయంలో గంగాధర్ కు సపోర్టుగా ఉంటున్నాడని ఫిర్యాది అయిన కమ్మరి వీరేష్ ను,గంగాధర్, గంగాధర్ తండ్రిని,బుడ్డప్ప ను కట్టెలతో కొట్టి కిందపడేసి కాళ్లతో చేతులతో కొట్టి రక్త గాయాలు మరియు మూగ గాయాలు కలగజేసి బెదిరించినారని గంగాధర్ బంధువులైన రమేష్ వారి ఇంటి తలుపులు కూడా పగలగొట్టినారని కమ్మరి వీరేశ్ ఫిర్యాదు మేరకు చిన్నతుంబలం గ్రామానికి చెందిన 14 మంది పైన కేసు నమోదు చేయడమైనదని ఎస్.ఐ పి.నిరంజన్ రెడ్డి విలేకరులకు తెలిపారు.

పనుల గుర్తింపును త్వరిత గతిన చేపట్టాలి

విశాలాంధ్ర-కల్లూరు: గ్రామీణ ప్రాంతాల్లో పనులు త్వరితగతిన గుర్తించి నివేదికలు పంపాలని ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి నిధుల పనుల గుర్తింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద 2025-26 సంనకు లేబర్ బడ్జెట్ తయారీ చేసి నిర్ణీత సమయంలో మండల కేంద్రానికి పంపాలని సూచించారు పనుల గుర్తింపులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.2 వ తేదీ అక్టోబర్‌న జరిగే గ్రామ సభలో చర్చించి అన్ని రకాల పనులు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు, ఈసిటిఏ, ఎస్ఎలు , సీవోస్ తదితరులు పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులందరికీ ఉదయం 5 గంటల నుండే పెన్షన్ల పంపిణీ ప్రారంభించి సకాలంలో అందజేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి సిబ్బందికి సూచించారు.

కౌన్సిల్‌లో వైస్‌చైర్మన్, కౌన్సిలర్‌లు వర్సెస్ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆదోని: కౌన్సిల్‌లో వైసీపీ కౌన్సిలర్లు రెండు వర్గాలుగా విడిపోవడంతో కౌన్సిల్‌లో వైస్‌చైర్మన్, కౌన్సిలర్‌లు వర్సెస్ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మధ్య మాటల యుద్ధం జరిగింది. సోమవారం స్థానిక మున్సిపల్ సమావేశం భవనంలో చైర్‌పర్సన్ శాంత అధ్యక్షతన 28అంశాలతో కూడిన అజెండా తో పాటు 7 అంశాలతో కూడిన టేబుల్ అజెండాపై సమావేశం నిర్వహించారు. స మావేశానికి ఎమ్మెల్యే పార్థసారథి,ఎమ్మెల్సీ మధు సూధన్ హాజరయ్యారు. వైస్‌చైర్మన్‌ల కోసం సప రేటుగా కుర్చీలు వేయకపోవడంతో వైసీపీ కౌన్సి లర్లు మున్సిపల్ కమీషనర్ కృష్ణ, చైర్‌పర్సన్‌ను ప్రశ్నించి, సభను నడపరాదన్న ఉద్దేశ్యంతోనే కొత్త నిబంధనలు తీసుకొచ్చి మమ్మల్ని అవమాన పరుస్తున్నారని వైస్‌చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్‌లు సందీప్‌రెడ్డి, ఫయాజ్‌అహ్మద్, రఘునాథ్‌రెడ్డిలు చైర్‌పర్సన్, కమీషనర్‌తో వాగ్వాదానికి దిగి, నేలపై కూర్చోని నిరసన తెలిపారు. మరల యదావిధిగా కుర్చీలు వేయడంతో సభ ప్రారంభమైంది. వార్డుల్లో డీషిల్ట్ తీసే ముందు సంబంధించిన కౌన్సిలర్‌లకు సమాచారం ఇవ్వకుండా ఎలా పనులు చేస్తారని, పనులే జరగలేదని, జరిగే పనులు మాకు తెలియజేస్తే బిల్లులు చేసేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, డీషిల్ట్‌కు సంబంధించిన మొదటి నాలుగు అంశాలను వాయిదా వేయాలని 36వ వార్డు కౌన్సిలర్ సందీప్‌రెడ్డి కోరగా సభ్యులు అంశాలను వాయిదా వేశారు. వార్డుల అభివృద్ధి కొరకు పెట్టిన పనులను ఏ అధికారంతో అధికారులు కేటాయించిన నిధుల్లో మార్పులు చేర్పులు ఎలా చేస్తారని మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్‌ను వైస్‌చైర్మన్ నరసింహులు ప్రశ్నించారు. వర్కర్స్‌ను తీసుకొనే విషయంపై కౌన్సిల్ సభ్యులకు చెప్పకుండ అజెండాలో ఎలా చేరుస్తారని డీఈ గోపినాథ్‌ను వైస్‌చైర్మన్ ప్రశ్నించారు. నిజాముద్దీన్‌కాలనీలో కమ్యూనిటీ టాయిలెట్స్‌ను అజెండాలో చేర్చి మరల ఎందుకు తీసివేశారని కౌన్సిలర్ ఫయాజ్‌అహ్మద్ అధికారులను ప్రశ్నించారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం వ్యాపారస్తుల నుండి రూ.4కోట్లు వసూలు చేసి ఏడాది కాలం గడుస్తున్న కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ప్రజలను కార్యాలయం, కౌన్సిలర్ చుట్టు తిరుగుతున్నారని, సంబంధిత కాంట్రాక్టర్ బిల్లులు మంజూరు చేస్తే త్వరతిగతిన నిర్మాణం పూర్తి చేసి చిరు వ్యాపారులకు అందజేయాలని వీసీ నరసింహులు, వైకాపా కౌన్సిలర్‌లు సందీప్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, ఫయాజ్‌అహ్మద్ డిమాండ్ చేశారు. వార్డులో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.35కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని చైర్‌పర్సన్ కౌన్సిలర్‌లకు తెలియజేశారు. కాంప్లెక్స్ బిల్లుల విషయమై సమావేశంలో స్పందించిన ఎమ్మెల్యే పార్థసారథి మాజీ ఎమ్మెల్యే కుడి భుజమైన కాంట్రాక్టర్ నాణ్యత లేని పనులు చేశారని ఫిర్యాదులు రావడంతోనే బిల్లులను పెండింగ్‌లో పెట్టడం జరిగిందని, పనులు చేయకపోతే బిల్లులు ఎలా మంజూరు చేయాలని, నాణ్యతలేని పనుల వల్ల ఆదోని కౌన్సిల్‌కి చెడ్డపేరు వస్తోందని ఎమ్మెల్యే చెబుతుండా వైస్‌చైర్మన్, కౌన్సిలర్ సందీప్‌రెడ్డిలు స్పందించి వైసీపీ కాంట్రాక్టర్ కోసం బిల్లులు అడగడం లేదని, ప్రజలకు త్వరతిగతిన కాంప్లెక్స్ నిర్మాణం చేయించాలంటే బిల్లులు లేకుండా ఎలా నిర్మాణం చేపడుతారని సమాధానం ఇవ్వడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే, వైస్‌చైర్మన్‌కు మధ్య మాటల యుద్ధం జరిగింది. వైకాపా కౌన్సిలర్లలో రెండు వర్గాలుగా విడిపోవడం, బీజేపీ ఎమ్మెల్యే, టీడీపీ కౌన్సిలర్ ఇలా గ్రూపులుగా వుండడంతో ఒకరిపై ఒకరు ఆరోపణలు, అజెండాలో పెట్టిన అంశాలపై ఎన్నడూ లేని విధంగా దాదాపుగా నాలుగున్నర గంటల పాటు కౌన్సిల్ సమావేశం జరిగింది. 36 అంశాల్లో 6 అంశాలను సభ్యులు వాయిదా వేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, డీఈ చలపతి, ఏఈ రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలన

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : నగర పరిధిలోని అశోక్ నగర్, వెంకట రమణ కాలనీ, లేబర్ కాలనీ తదితర ప్రాంతాల్లో సోమవారం నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ప్రతి రోజూ ప్రతి ఇంటి వద్ద చెత్తా సేకరించాలని, జననివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి డా. వి. విశ్వేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన శ్రీనివాస్ రెడ్డి

విశాలాంధ్ర-ఆలూరు: మండల పరిధిలోని అరికేర బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ టి. శ్రీనివాస్‌రెడ్డి ఉద్యోగ పదవి విరమణ చేసిన సందర్భంగా మండల విద్యా శాఖ అధికారులు కమలాదేవి, చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ వృత్తికే వన్నె తెచ్చిన వృత్తిలో విద్యార్థులే తన లోకంగా వారి ఉన్నంతకి, విద్యా వ్యవస్థ పటిష్టతకు నిత్యం బాటలు వేస్తూ సేవలు అందించారన్నారు. వృత్తిలో విద్యార్థులకు భవిష్యత్తు కోసం వేసిన నిరంతరం అన్వేషణంగా ప్రణాళికలు రూపొందిస్తూ బాటలు వేసేవారన్నారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పదవి బాధ్యత చేపట్టినప్పటి నుండి ఇప్పుడు ప్రిన్సిపాల్ విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేస్తూ. ఇందుకు సహకరించిన విద్యాశాఖ ఉన్నతాధికారులకు, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సిబ్బంది సహాయ సహకారాలతో ఈవృత్తి నిర్విఘ్నగా పూర్తి చేసుకున్నానని అన్నారు. అలాగే బంధుమిత్రులు,పాఠశాల సిబ్బంది, ఎంఈఓ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సత్కరించారు.కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, సూర్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు మురళి, నరసింహులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను రేషన్ డీలర్లు



విశాలాంధ్ర-సి.బెళగల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల రేషన్ డీలర్లు ఇటీవలనే మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరెడ్డిని,డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తమును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వారికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రేషన్ దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై పప్పు శనగ విత్తనాలు మంజూరు

విశాలాంధ్ర-చిప్పగిరి: రబీ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం సబ్సిడీ కింద 4,450 క్వింటాళ్ల పప్పుశనగ విత్తనాలు మంజూరు చేసినట్లు మండల వ్యవసాయ అధికారిణి జయలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక రైతుసేవా కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలానికి 4,450 క్వింటాళ్ల పప్పు సెనగ విత్తనాలనుసబ్సిడీ కింద రబీ సీజన్‌లో రైతులకు పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 25 శాతం సబ్సిడీతో రూ.7,050 కే రైతులకు పంపిణీ చేస్తుందన్నారు. రైతులు వివరాలకు మీ దగ్గరలోని రైతు సేవ కేంద్రాలు, గ్రామ వ్యవసాయ అధికారులను సంప్రదించాలని రైతులను కోరారు.

భారీ వర్షం-తడిసిన వేరుశనగ

విశాలాంధ్ర-గోనెగండ్ల: గోనెగండ్ల మండలంలో గత రెండు రోజులు నుంచి భారీ వర్షం కురుస్తుంది.సోమవారం తెల్లవారుజామున, మరియు సాయంత్రం కూడా వర్షం కురిసింది.మండల కేంద్రమైన గోనెగండ్ల లో సాయంత్రం కురిసిన వర్షం కు చాకలి వీధీ లో, చాకలి తిరుపల్లి,చాకలి లక్ష్మి,బోయ మునెమ్మ, వారి కోటాలు, ఇండ్లు లో కి వర్షపు నీరు వచ్చి చేరింది.ఇండ్లులోకి వచ్చిన నీళ్లను బకేట్ తో ఎత్తిపోస్తున్నారు.అలాగే గోనెగండ్ల పట్టణంలో బస్టాండ్, లక్ష్మి పేట, బీసీ కాలనీ,మెట్టివీధి,బగిలి వీధి,సంత మార్కెట్,ఈ వీధుల్లో నీళ్లు చాకలి వీధీ వంకా వచ్చి చేరుతాయి.ఈ వంకా కు మారెమ్మ గుడి దగ్గర నుంచి,కబేళ దగ్గర వరకు, బ్రిడ్జి నిర్మాణం వేశారు.అయితే చాకలి వీధీ నుంచి బ్రిడ్జి నిర్మాణం లేదు.వర్షపు నీరు వచ్చి మా ఇండ్లలో కి వస్తాయి, చాకలి వీధీ కాలనీ వాసులు చాకలి తిరుపల్లి,బోయ మునెమ్మ తెలిపారు.ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి వేంటనే చాకలి వీధీ బ్రిడ్జి, సైడ్ వాల్ ఏర్పాటు చేయాలని కోరారు.

వీరన్న, రైతు-కోతి రాళ్ల

తాను ఒకటిన్నర ఎకరాల్లో వేరుశనగను సాగు చేశాను.ఎకరాకు రూ.50వేలు చోప్పున మొత్తం రూ.75వేలు పెట్టుబడి పెట్టాను.కాయలు కాసిన వేరుశనగ పంటను వీకీ పొల్లాలో వేయగా వర్షాలకు కాయలు తడిసీ కుల్లిపోయి బూజు పట్టాయి.పెట్టిన పెట్టుబడి మొత్తం వర్షం పాలైంది.ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

సమగ్రాభివృద్ధికి పటిష్ట ప్రణాళిక

నగరపాలక అధికారులతో మంత్రి టి.జి.భరత్ సమీక్ష

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : నగరాభివృద్ధికి అన్ని శాఖల సమన్వయంతో పటిష్టమైన ప్రణాళికను రూపొందించుకొని ముందుకెళ్తామని పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రి టి.జి. భరత్ అన్నారు. సోమవారం స్థానిక రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో నగరపాలక అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ముందుగా గతంలో నిర్వహించిన 2 సమీక్షల నిర్ణయాలపై ఆరాతీశారు. నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం తప్పనిసరిగా చూపాలని, అందుకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాత్రి సమయాల్లో కాకుండా పగటి పూట తాగునీరు సరఫరా చేసేందుకు సాధ్యమైన చర్యలు తీసుకోవాలన్నారు. సరఫరా చేయాలని ఎస్ఎస్ ట్యాంకు వద్ద పంపింగ్ సామర్థ్యం పెంచాలని, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. బుధవారపేటలో పార్కు ఏర్పాటు చేయాలని, కె.యి. మాదన్న నగర్ పాత డంపింగ్ యార్డు వద్ద గ్రీనరీ పెంపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జగన్నాథ గుట్ట టిడ్కో వద్ద అంగన్‌వాడి కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. 23, 24 వార్డుల లో సుద్దవాగు వద్ద రక్షణవలయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగరంలో ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ నుండి కలెక్టరేట్ వరకు రోడ్డు విస్తరణకు సంబంధించి బాధితులతో మాట్లాడి త్వరగా పరిహారం అందించాలని ఆదేశించారు. అంబేద్కర్ విగ్రహం నుండి అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రాధాకృష్ణ టాకీస్ మీదుగా ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు విస్తరణలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలుగుతల్లి కూడలి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సంకల్‌బాగ్, రాజు విహార్ ఎల్లమ్మ టెంపుల్ నుండి ఓల్డ్ టౌన్ వరకు బందు రహదారుల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిర్లా కాంపౌండ్ అండర్ రైల్వే బ్రిడ్జి కింద మురుగు నీరు నిల్వ లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వీధి కుక్కల బెడద తగ్గించాలని, కొత్త ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. వీధి కుక్కలను పట్టే బృందాలను, ఆపరేషన్ థియేటర్లను పెంచాలన్నారు. పారిశుద్ధ్యం మరింత మెరుగుపరచాలని, సిబ్బంది సంఖ్య పెంచుకోవాలన్నారు. పరిశుభ్ర యంత్రాలను కూడా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నూతన పబ్లిక్ టాయిలెట్లు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్నటువంటి వాటిని నిర్వాహణ సక్రమం నిర్వహించేలా చూడాలన్నారు. తాత్కాలిక (పూడికతీత) పారిశుద్ధ్య కార్మికుల పనితీరు, హాజరుపై ఆరా తీశారు.కార్యక్రమంలో కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, ఆరోగ్యధికారి విశ్వేశ్వర రెడ్డి, ఎస్ఈ జి.రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓలు ఇజ్రాయెల్, జునైద్, మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లార్తి ఉరుసు మహొత్సవం

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని ఎల్లార్తి షేక్షా వలి, షాషావలి 362వ ఉరుసు మహొత్సవం సోమవారం ఘనంగాజరిగింది. మాజీ ముజావర్ అబ్దుల్ రావూఫ్ ఇంటి నుండి భక్తులు మేళ తాళాలతో పకీరు స్వామీల విన్యాసాలతో పీఠాధిపతి నూర్ బాబా గంధం మోస్తూ ఊరేగిస్తూ దర్గా వరకు చేరుకొని ప్రత్యేక ఫాతిహాలు చదివించారు ఉరుసు మహొత్సవ సందర్భంగా దర్గలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులతో దర్గాలు కిటకిటలాడాయి. ఉర్సు మహొత్సవంలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఉండడానికి సీఐ శ్రీనివాస్ నాయక్, ఎస్సైలు బాల నరసింహులు, చంద్ర భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. భారీ వర్షం కురవడం వల్ల భక్తులు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఉరుసు ఉత్సవాలు ప్రశాంతంగా సాగాయి. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బి వీరభద్రగౌడ దర్గాల్లో ప్రత్యేక ఫాతిహాలు చదివించారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పడాలంటే స్వామీ వారిని ప్రార్థించారన్నారు. వీరభద్ర గౌడ్ పీఠాధిపతి నూర్ బాబా టిడిపి నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. స్వామివారికి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి దర్గా అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజాపంపున గౌడ, జె బసవ, ఎర్రి స్వామి, అబ్దుల్ సుభాన్, జుమ్మా సలీం, మోయిన్, పంపాపతి, దర్గప్ప, సర్దార్, రవీంద్ర, బసప్ప, తాసిచిదానంద,ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-కర్నూలు : ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం (నేడు) జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా ఓర్వకల్ విమానాశ్రయాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష పరిశీలించారు. ముఖ్యమంత్రి ఉదయం 11.40 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి మధ్యాహ్నం 12.30 గంటలకు ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ చేరుకుంటారని, మధ్యాహ్నం 12.40 గంటలకు ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి మధ్యాహ్నం 1.05 గంటలకు పత్తికొండ మండలం పుచ్చకాయల మడ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారన్నారు. పెన్షన్ పంపిణీ, గ్రామ సభ కార్యక్రమాలు పూర్తైన అనంతరం మధ్యాహ్నం 3.35 గంటలకు పత్తికొండ మండలం పుచ్చకాయలమడ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి బయలుదేరి సాయంత్రం 4 గంటలకు కర్నూలు ఎయిర్పోర్ట్ చేరుకుంటారని, సాయంత్రం 4.10 గంటలకు కర్నూలు ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేయాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం ఇతర ఏర్పాట్లను చూసుకోవాలని ఎయిర్పోర్ట్ డైరెక్టర్, కర్నూలు ఆర్డీవోలను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫించన్ల పంపిణీలో జిల్లా ముందంజలో ఉండాలి

విశాలాంధ్ర-బ్యూరో కర్నూలు: జిల్లాలో అక్టోబర్ 1న ఉదయం 5.30 గంటలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ మొదలవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పెన్షన్ పంపిణీ అంశంపై మునిసిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవోలతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2 నెలలుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడంలో జిల్లా ముందంజలో ఉందని ఈసారి కూడా తొలి రోజే 100 శాతం పెన్షన్‌లు పంపిణీ చేసి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని అధికారులను ఆదేశించారు. ప్రతి 50 మంది పెన్షన్ దారులకు ఒక పెన్షన్ పంపిణీ అధికారిని నియమించి పెన్షన్‌లు పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పెన్షన్ పంపిణీలో ఏ ఒక మండలం కూడా వెనుకబడి ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పెన్షన్ పంపిణీ నగదు వివరాలను సంబంధిత యాప్ లో అప్డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్ పంపిణీ వివరాలను గంట గంటకు నివేదికల రూపంలో పంపేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఎ పిడి సలీంభాషని కలెక్టర్ ఆదేశించారు.

రాయితీపై పప్పు శనగ విత్తనాలు మంజూరు

విశాలాంధ్ర -చిప్పగిరి: మండలం లోని రబీ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం సబ్సిడీ కింద 4,450 క్వింటాళ్ల పప్పుశనగ విత్తనాలు మంజూరు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిణి జయలక్ష్మి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని రైతు సేవా కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలానికి 4,450 క్వింటాళ్ల పప్పు సెనగ విత్తనాలను సబ్సిడీ కింద రబీ సీజన్ లో సాగు చేసే రైతులకు సబ్సిడీ పప్పు శనగ విత్తనాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 25శాతం సబ్సిడీతో రూ.7,050 కే రైతులకు పంపిణీ చేస్తుందన్నారు. రైతులు వివరాలకు సమీపంలోని రైతు సేవ కేంద్రాలు, గ్రామ వ్యవసాయ అధికారులను సంప్రదించాలని రైతులను కోరారు. ఈ అవకాశమును ఆయా గ్రామాల్లోనే ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి జయలక్ష్మి తెలిపారు.

వెల్దుర్తి: మండలానికి 900 క్వింటాలు శనగ విత్తనాలు మంజూరు అయ్యాయని మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 3 నుండి శనగవిత్తనాలు అవసరమైన రైతులు గ్రామంలోని రైతుసేవా కేంద్రాలను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. రాయితీ వివరాములు (క్వింటానికి)పూర్తి ధర.9,400 కాగా రాయితీ రూ.2,350 (రాయితీ 25 శాతం)రైతు వాటా రూ.7,050 చెల్లించాల్సి ఉంటుంది.

దేవరగట్టు బన్నీ ఉత్సవాన్ని విజయవంతం చేద్దాం..!

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని నేరనికి దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవం ఈనెల 12న జరుగుతుందని ఈఉత్సవాన్ని ప్రజలు, భక్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఇతరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు మల్లన గౌడ, మాజీ సర్పంచ్ తిమ్మప్ప విజ్ఞప్తి చేశారు. దేవరగట్టు బన్నీ ఉత్సవ కరపత్రాలను సోమవారం హొలాగుందలో విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బన్నీ ఉత్సవం ఏడు రోజులపాటు మూడు గ్రామాల గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, భక్తుల నడుమ జరుగుతుందని అన్నారు. బన్నీ ఉత్సవానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలంటూ కరపత్రాలు గోడ పత్రికల ద్వార పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బి వీరభద్ర గౌడ, ఎమ్మెల్యే బి విరుపాక్షి, లకు ఆహ్వాన పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. బన్నీ ఉత్సవానికి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. దేవరగట్టు బన్నీ ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

సాంఘిక సంక్షేమ బాలిక హాస్టల్లో తనిఖీ చేసిన జడ్జి

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : కలెక్టరేట్ సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్, ఆనంద నిలయం, బి.సి.బాలికల హాస్టలను తనిఖీ నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రిరావు సంక్షేమ హాస్టలును సందర్శించి ఆ హాస్టలులోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలుంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివేళతామన్నారు.

వృత్తిపట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి శ్యామల

విశాలాంధ్ర-కర్నూలు: తను చేసే వృత్తి పట్ల అంకితభావం , సమయపాలన, నిబద్ధత, అందరికీ ఆదర్శనీయమైన వ్యక్తి "కరణం శ్యామల"ని స్వామి వివేకానంద సంస్కృత ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం.డి.వై.జోగయ్య శర్మ కొనియాడారు. సోమ వారం స్థానిక స్వామి వివేకానంద సంస్కృత ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్యామల పదవీవిరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి జోగయ్యశర్మ అధ్యక్షత వహించగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆర్.నీలవేణి, ఎస్‌వి. ప్రకాశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41 ఏళ్ల పాటు ఒకే ప్రాంగణంలో పనిచేసిన ఏకైక వ్యక్తి శ్యామల అని కొనియాడారు. అనంతరం శ్యామల, సుధాకర్ దంపతులకు ఘనంగా సన్మానించారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: వెనుకబడ్డ పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు మారిన ప్రభుత్వాలు మారినా పత్తికొండ నియోజకవర్గం ఏ మాత్రం అభివృద్ధికి నోచుకో లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిసారి పత్తికొండ మండలంలో పర్యటిస్తున్న సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. రోడ్ల విస్తరణ, టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, బాలికల వసతి గృహం, నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా చెరువులకు నీళ్లు నింపి తాగు, సాగునీరు అందించాలన్నారు. వలసల నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు మెడికల్ ఎక్స్పో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : ఒకేషనల్ జూనియర్ కాలేజీలో మెడికల్ ఎక్స్పో కాంకర్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు లెక్చరర్స్‌తో విద్యార్థులకు ఈ క్రింది పరీక్షల గురించి పూర్తిగా వివరించడం జరిగినది. పేషెంట్ నమోదు పట్టిక,రక్తమోతాదు, బ్లడ్ గ్రూపింగ్, బిపి,హాస్పిటల్ జీవా వ్యర్థ పదార్థాలు మొదలగు విషయాల గురించి ప్రాక్టికల్‌గా వివరించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూల్ రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఎస్.వి.ఎస్ గురవయ్యశెట్టి హాజరు అయి విద్యార్థులకు ఒకేషనల్ గ్రూపులకు సంబంధించిన ప్రాముఖ్యతను వివరించడం జరిగినది. ఈకార్యక్రమంలో కాంకర్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ కొంకతి వేణుగోపాల్ , అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి లెక్చరర్స్ గౌతమి నాగేంద్ర మధు సుస్మిత కళ్యాణి మాధవి లత ద్రాక్షాయిని అరుణ గీత రాజశేఖర్ స్వాములు సురేష్ పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక'ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 24 అర్జీలు వచ్చాయి. అందులో ప్రధానంగా టిడ్కో గృహాల నందు అనర్హులుగా కాబడిన తమకు చెల్లించిన డిడి నగదును రీఫండ్ చేయాలని పలువురు అర్జీలిచ్చారు. శివాలయం నుండి జోహరపురం వెళ్ళు మార్గంలో మెటల్ రోడ్డు నిర్మించాలని స్థానికులు సత్య నారాయణ, చంద్రశేఖర్,,నెహ్రూ ఆటో నగర్ నందు మురుగు కాల్వలు నిర్మించాలని స్థానిక కాలనీ అసోసియేషన్ నాయకులు నిజమోద్దిన్, కరుణాకర్ బాబు,గోఖారినగర్‌లోని రహదారులు, మురుగు కాల్వలు, నీటి వసతి మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు వెంకటస్వామిలు కోరారు.ఒమెగ హాస్పిటల్ వద్దనున్న శ్రీవారి సుదర్శనము కాలనీలో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని స్థానిక కాలనీ అసోసియేషన్ నాయకులు రఘునాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,మారుతి నగర్ నందు పెద్దవంకపై కల్వర్టులు, రహదారులు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు రాధాకృష్ణ, రామాచారి తదితరులు కమిషనర్ ను కోరారు. వాటన్నింటినీ త్వరితగతిన గడువులోపు పరిష్కారించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, ఆరోగ్యధికారి డా. వి.విశ్వేశ్వర రెడ్డి, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఎస్.ఈ. జి.రాజశేఖర్, ఆర్ఓ జునైద్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, డిపిఓ ఉమేష్ పాల్గొన్నారు.

దర్గా అభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-హొళగుంద : ఎల్లార్తి దర్గా అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూకృషి చేయాలని ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గా పీఠాధిపతి నూర్‌బాబా విజ్ఞప్తి చేశారు. దర్గా ఆస్థానంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అందరి సహకారంతో ఉరుసు మహొత్సవాలు ప్రశాంతంగా ముగిసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు వసతులు కల్పించడానికి పక్కా భవనాలు, షెడ్లు కల్పించాలని అలాగే కొత్తగా స్నానపు గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, శాశ్వత తాగునీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు అలాగే రోడ్లు, బస్సు సౌకర్యం, వైద్య సౌకర్యం, బ్యాంకింగ్ ఏర్పాటు ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. భక్తుల సమస్యలను పరిష్కరించాలంటూ వక్ఫ్ బోర్డు సంక్షేమ అధికారి సబిహా పర్వీన్ దృష్టికి తీసుకువెళ్లానని అన్నారు. తన తండ్రి తాజుద్దీన్ అహ్మద్ ఖాద్రి పీఠాధిపతిగ, దర్గ ముతవల్లిగా ఉంటూ భక్తులకు, దర్గా అభివృద్ధికి ఎంతో సేవ చేశారని స్పష్టం చేశారు దర్గా అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని అన్నారు.

బనగానపల్లె విద్యార్థిని షైక్ లుబ్నాలైఖాకు మెడిసిన్ సీటు

విశాలాంధ్ర-బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలో నీట్ ర్యాంకు సాధించిన షేక్ లుబ్నాలైఖా అనే విద్యార్థిని మెడిసిన్ సీటు పొందింది. నీట్ ర్యాంక్ ఆధారంగా మెడిసిన్ సీట్లు కేటాయిస్తూ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఫేస్ 2 ఫలితాలను ఆదివారం వెల్లడించారు. పట్టణంలోని ఖాజీవాడాకు చెందిన ఆర్ ఎమ్ పి డాక్టర్ కీ.శే అబ్దుల్లా సమద్ కుమార్తె షేక్ లుబ్నాలైఖా నీట్‌లో 547 మార్కులతో 5079 స్టేట్ ర్యాంక్ సాధించింది. ర్యాంక్ ప్రకారం ఆమెకు కడప జిల్లా లోని ఫాతిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీలో వైద్య విద్య అభ్యసించేందుకు సీటు కేటాయించారు. మెడిసిన్ సిటు పొందిన షైక్ లుబ్నా లైఖా స్థానిక ప్రియదర్శిని పాఠశాలలో టెన్త్ క్లాస్, స్థానిక కంకర గురెడ్డి కాలేజీలో ఇంటర్ చదివింది. ఈ సందర్భంగా మెడిసిన్ విద్యార్థిని షేక్ లుబ్నా తల్లి శ్రీమతి నసీమా మాట్లాడుతూ తన భర్త కీ.శే అబ్దుల్ సమద్ ఆర్ ఎంపీ డాక్టర్ గా వైద్యసేవల్లో ఉంటూ కరోన సమయంలో మృతి చెందారన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా తాను కూడా వైద్యవృత్తిలో ఉండాలన్నా ధ్యేయంతో తన కూతురు పట్టుదలగా చదివి మెడిసిన్ సిటు పొందటం గర్వంగా ఉందన్నారు. అదేవిధంగా నీట్ రాంక్ పొందిన షైక్ లుబ్నా ను పట్టణవాసులు, పాఠశాల, కాలేజి ఆమె కుటుంబీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టూబకో ఫ్రీజోన్ కార్యక్రమం

విశాలాంధ్ర-ఆత్మకూర్ రూరల్: మండల పరిధి లోని కురుకుంద గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చుట్టుపక్కల దాదాపుగా 100మీటర్ల దూరంలో ఎవరూ కూడా మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు ఉపయోగించకుండా ఉండేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టుబకో ఫ్రీ జోన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వెంకటస్వామి సైన్స్ ఉపాధ్యాయులు మాధవి, విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణ లోకానీ దగ్గరగాని చుట్టుపక్కల గాని దాదాపు 100 మీటర్ల దూరంలో ఎవరు కూడా మత్తు పదార్థాలు ఉపయోగించ కూడదని టొబాకో ఫ్రీ జోన్ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగింది.

గ్రామస్తులకు కూడా దీనిమీద అవగాహన కల్పించడం కోసం రోడ్డుమీద టొబాకో ఫ్రీ జోన్ నినాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఆలయ చోరి కేసులో నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: పట్టణంలోని శివాలయం, ఉమామహేశ్వర దేవాలయం లో చోరీ చేసిన వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని అర్బన్ సీఐ ఓబులేసు, ఎస్సై వెంకట నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు దేవాలయాల్లో, పాములపాడు,కొత్తపల్లి మండలం లోని దేవాలయాల్లో చోరీ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని గరీబ్ నగర్ కు చెందిన మహబూబ్ బాషా గతంలో ఒంగోలులో దొంగతనం కేసులో 9 నెలలు జైలు శిక్ష అనుభవించాడన్నారు. 2005 సంవత్సరంలో ఇప్పటి వరకు 2 మర్డర్ కేసులు, 2 దొంగతనం కేసులు ఉన్నాయని తెలిపారు. దేవాలయాలు, మసీదులలో దొంగతనం తానే చేశాయని ఒప్పుకోవడంతో అతని దగ్గర నుంచి రూ.24 వేలు నగదు, 2 తులాల వెండి, గ్యాస్ సిలిండర్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ముద్దాయిని పట్టుకున్నందుకు సీఐ ఓబులేసును, ఎస్సై వెంకటనారాయణ రెడ్డిలను జిల్లా ఎస్పీ, ఆత్మకూరు డిఎస్పి అభినందించారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది శ్రీనివాసులు, అమీర్ తదితరులు ఉన్నారు.

మార్కెట్‌కు ఉల్లి తీసుకరావద్దు

మార్కెట్‌లో అత్యధికంగా ఉల్లి దిగుబడులు

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో అత్యధికంగా ఉల్లిసరుకు వచ్చినందున మార్కెట్ లో ఎక్కడ స్థలం కూడా కాళీ లేనందున లారీలు వచ్చి వెళ్ళడానికి కూడా ట్రాఫిక్ సమస్య ఉందని అందులో భాగంగా మార్కెట్ కు రైతులు ఉల్లి సరుకు తీసుకురావద్దని రైతులకు కమిషన్ దారులకు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్.జయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కళాశాల ప్రిన్సిపల్..అధ్యాపకులకు డా.సర్వేపల్లి అవార్డు

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : రాధాకృష్ణ నేషనల్ అవార్డు కర్నూలు, బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డా.యస్ నాగస్వామినాయక్ విద్యారంగానికి చేసిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు' హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఫౌండర్ ఆకుల రమేష్ అందజేశారు. కళాశాలకు చెందిన ఏడుగురు అధ్యాపకులు రామకృష్ణ, విజయశేఖర్, జబీన్ అక్తర్, సోమేష్ , సుజాత, గిరిజారాణి, చిన్న మల్లేశ్వరుడు ఉత్తమ సేవలకు గుర్తింపుగా డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు అందుకున్నారని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది అవార్డు పొందిన ప్రిన్సిపల్ మరియు లెక్చరర్స్ ను అభినందించారు.

పార్టీని విమర్శించే అర్హత మున్సిపల్ వైస్ చైర్మన్‌కు లేదు

విశాలాంధ్ర-గోనెగండ్ల: టీడీపీ పార్టీనీ, టీడీపీ నాయకులను విమర్శించే అర్హత ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ కు లేదని ఎమ్మిగనూరు తాలుకా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మాదిగ నాగరాజు అన్నారు.మండల కేంద్రమైన గోనెగండ్ల లో సోమవారం తాలుకా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ టీడీపీ పార్టీనీ, టీడీపీ నాయకులను విమర్శించే స్థాయి, అర్హత, ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ కు లేదని అన్నారు.టీడీపీ వంద రోజుల పాలనలో అవ్వ, తాతలకు, నాలుగు వేలు పెన్షన్,సీసీ రోడ్లు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, నీటి ట్యాంకులకు,ఓ హెచ్ ఆర్ ట్యాంకులకు నిధులు మంజూరు చేసి శంకుస్థాపనలు చేశామని గుర్తు చేశారు.మీరు కూడా ఎమ్మిగనూరు నియోజకవర్గావృద్ధి పనులకు సహకారించాలన్నారు.

మండలంలో మోస్తారు వర్షం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం తెల్లవారుజామున మోస్తారు వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో కూడిన పడింది. కొలిమిగుండ్ల, మీర్జాపురం, బెలుం,బెలుం సింగవరం, నాయుని పల్లి తదితర గ్రామాలలో వర్షం కురవడంతో ఆయా గ్రామాల పరిధిలో సాగుచేసిన కంది,ఆముదం తదితర పంటలకు ఊపిరి పోసినట్లయింది. మండల కేంద్రంలో 17.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్ఓ భాస్కర్ రెడ్డి తెలిపారు.